# సంఖ్యా కాండము 25వ అధ్యాయము

## ఇశ్రాయేలీయులను మరులుకొలిపిన మోయాబీయులు

1 ఇశ్రాయేలీయులు షిత్తీములో దిగియుండగా ప్రజలు మోయాబురాండ్రతో వ్యభిచారము చేయసాగిరి. 2 ఆ స్త్రీలు తమ
దేవతల బలులకు ప్రజలను పిలువగా వీరు భోజనముచేసి వారి దేవతలకు నమస్కరించిరి. 3 అట్లు ఇశ్రాయేలీయులు బయల్పెయోరుతో
కలిసికొనినందున వారిమీద యెహోవా కోపము రగులుకొనెను. 4 అప్పుడుయెహోవా మోషేతో ఇట్లనెను – నీవు ప్రజల అధిపతుల
నందరిని తోడుకొని, యెహోవా సన్నిధిని సూర్యునికి ఎదురుగా వారిని ఉరితీయుము. అప్పుడు యెహోవా కోపాగ్ని ఇశ్రాయేలీయులమీద
నుండి తొలగిపోవునని చెప్పెను. 5 కాబట్టి మోషే ఇశ్రాయేలీయుల న్యాయాధిపతులను పిలిపించి మీలో ప్రతివాడును బయల్పెయోరుతో
కలిసికొనిన తన తన వశములోనివారిని చంపవలెనని చెప్పెను. 6 ఇదిగో మోషే కన్నులయెదుటను, ప్రత్యక్షపు గుడారముయొక్క
ద్వారమునొద్ద ఏడ్చుచుండిన ఇశ్రాయేలీయుల సర్వసమాజముయొక్క కన్నుల యెదుటను, ఇశ్రాయేలీయులలో ఒకడు తన సహోదరుల
యొద్దకు ఒక మిద్యాను స్త్రీని తోడుకొనివచ్చెను. 7 యాజకుడైన అహరోను మనుమడును ఎలియాజరు కుమారుడునైన ఫీనెహాసు అది
చూచి,8 సమాజమునుండి లేచి, యీటెను చేత పట్టుకొని పడకచోటికి ఆ ఇశ్రాయేలీయుని వెంబడి వెళ్లి ఆ యిద్దరిని, అనగా ఆ ఇశ్రా
యేలీయుని ఆ స్త్రీని కడుపులో గుండ దూసిపోవునట్లు పొడిచెను; అప్పుడు ఇశ్రాయేలీయులలోనుండి తెగులు నిలిచిపోయెను. 9 ఇరువది
నాలుగువేలమంది ఆ తెగులుచేత చనిపోయిరి. 10 అప్పుడు యెహోవా మోషేకు ఈలాగు ఆజ్ఞ ఇచ్చెను – యాజకుడైన అహరోను
మనుమడును ఎలియాజరు కుమారుడునైన ఫీనెహాసు, 11 వారి మధ్యను నేను ఓర్వలేనిదానిని తాను ఓర్వలేకపోవుటవలన ఇశ్రా
యేలీయుల మీదనుండి నా కోపము మళ్లించెను గనుక నేను ఓర్వలేకయుండియు ఇశ్రాయేలీయులను నశింపజేయలేదు. 12 కాబట్టి
నీవు అతనితో ఇట్లనుము – అతనితో నేను నా సమాధాన నిబంధనను చేయుచున్నాను. 13అది నిత్యమైన యాజక నిబంధనగా అతనికిని
అతని సంతానమునకును కలిగియుండును; ఏలయనగా అతడు తన దేవుని విషయమందు ఆసక్తిగలవాడై ఇశ్రాయేలీయుల నిమిత్తము
ప్రాయశ్చిత్తముచేసెను. 14 చంపబడిన వాని పేరు జిమ్రీ, అతడు షిమ్యోనీయులలో తన పితరుల కుటుంబమునకు ప్రధానియైన
సాలూ కుమారుడు 15 చంపబడిన స్త్రీ పేరు కొజ్బీ, ఆమె సూరు కుమార్తె. అతడు మిద్యానీయులలో ఒక గోత్రమునకును తన పితరుల
కుటుంబమునకును ప్రధానియై యుండెను. 16 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – మిద్యానీయులు తమ తంత్రముల
వలన మీకు బాధకులైయున్నారు; వారిని బాధపెట్టి హతముచేయుడి; 17 వారు తంత్రములు చేసి పెయోరు సంతతిలోను, తెగులు
దినమందు పెయోరు విషయములో చంపబడిన తమ సహోదరియు మిద్యానీయుల అధిపతి కుమార్తెయునైన కొజ్బీబ సంగతిలోను,
మిమ్మును మోసపుచ్చిరి.

**Numbers 25** : ***The Israelites enticed by the daughters of Moab and Midian. Phinehas puts
Zimri and Cozbi to death. The Midianites to be punished.*** 25:1 And Israel abode in Shittim, and the people
began to commit whoredom with the daughters of Moab. 25:2 And they called the people unto the sacrifices of their gods: and
the people did eat, and bowed down to their gods. 25:3 And Israel joined himself unto Baal-peor: and the anger of the LORD was
kindled against Israel. 25:4 And the LORD said unto Moses, Take all the heads of the people, and hang them up before the
LORD against the sun, that the fierce anger of the LORD may be turned away from Israel. 25:5 And Moses said unto the judges
of Israel, Slay ye every one his men that were joined unto Baal-peor. 25:6 And, behold, one of the children of Israel came and
brought unto his brethren a Midianitish woman in the sight of Moses, and in the sight of all the congregation of the children of
Israel, who *were* weeping *before* the door of the tabernacle of the congregation. 25:7 And when Phinehas, the son of Eleazar, the
son of Aaron the priest, saw *it,* he rose up from among the congregation, and took a javelin in his hand; 25:8 And he went after
the man of Israel into the tent, and thrust both of them through, the man of Israel, and the woman through her belly. So the plague
was stayed from the children of Israel. 25:9 And those that died in the plague were twenty and four thousand. 25:10 And the
LORD spake unto Moses, saying, 25:11 Phinehas, the son of Eleazar, the son of Aaron the priest, hath turned my wrath away
from the children of Israel, while he was zealous for my sake among them, that I consumed not the children of Israel in my
jealousy. 25:12 Wherefore say, Behold, I give unto him my covenant of peace: 25:13 And he shall have it, and his seed after him,
*even* the covenant of an everlasting priesthood; because he was zealous for his God, and made an atonement for the children of
Israel. 25:14 Now the name of the Israelite that was slain, *even* that was slain with the Midianitish woman, *was* Zimri, the son of
Salu, a prince of a chief house among the Simeonites. 25:15 And the name of the Midianitish woman that was slain *was* Cozbi,
the daughter of Zur; he *was* head over a people, *and* of a chief house in Midian. 25:16 And the LORD spake unto Moses, saying,
25:17 Vex the Midianites, and smite them: 25:18 For they vex you with their wiles, wherewith they have beguiled you in the
matter of Peor, and in the matter of Cozbi, the daughter of a prince of Midian, their sister, which was slain in the day of the
plague for Peor's sake.